# రెండు నెలల్లో 4 వేల ఉద్యోగాలకు ప్రకటన

## ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయభాస్కర్ వెల్లడి

**చిలకలూరిపేట, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రెండు నెలల్లో నాలుగు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఛైర్మన్ పిన్నమనేని ఉదయభాస్కర్ తెలిపారు. శుక్రవారం గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. భర్తీ చేయనున్న ఉద్యోగాల్లో గ్రూప్ - 1, 2, 3, వైద్యులు, ఇంజినీర్లు తదితర పోస్టులు ఉన్నాయన్నారు. ప్రతిసారి అభ్యర్థి దరఖాస్తు చేసుకునే పని లేకుండా ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను వన్‌టైం ప్రొఫైల్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. పారదర్శకతలో భాగంగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. బయోమెట్రిక్ విధానం అమలు చేయడంతోపాటు పరీక్ష గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.